ChimataMusic.com
Patha Patala Parnasala

# చిటపట చినుకులు పడుతూ ఉంటే.. చెలికాడే సరసన ఉంటే

చిత్రం: ఆత్మబలం (1964)

పాడినవారు: ఘంటసాల, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

చిటపట చినుకులు పడుతూ ఉంటే.. చెలికాడే సరసన ఉంటే

చెట్టాపట్టగ చేతులు పట్టి.. చెట్టునీడకై పరుగెడుతుంటే

చెప్పలేని ఆ హాయి ఎంతో వెచ్చగ ఉంటుందోయి

చెప్పలేని ఆ హాయి ఎంతో వెచ్చగ ఉంటుందోయి

ఉరుములు పెళ పెళ ఉరుముతు ఉంటే

మెరుపులు తళ తళ మెరుస్తు ఉంటే

మెరుపు వెలుగులో.. చెలి కన్నులలో.. బిత్తరచూపులు కనబడుతుంటే

చెప్పలేని ఆ హాయి ఎంతో వెచ్చగ ఉంటుందోయి

చెప్పలేని ఆ హాయి ఎంతో వెచ్చగ ఉంటుందోయి

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

కారుమబ్బులు కమ్ముతు ఉంటే..

కమ్ముతు ఉంటే

ఓ ఓ ఓ.. కళ్ళకు ఎవరూ కనబడకుంటే..

కనబడకుంటే

ఆ ఆ ఆ.. కారుమబ్బులు కమ్ముతు ఉంటే..

కమ్ముతు ఉంటే

ఓ ఓ ఓ.. కళ్ళకు ఎవరూ కనబడకుంటే..

కనబడకుంటే

జగతిని ఉన్నది మనమిద్దరమే అనుకుని హత్తుకు పోతుంటే

జగతిని ఉన్నది మనమిద్దరమే అనుకుని హత్తుకు పోతుంటే

చెప్పలేని ఆ హాయి ఎంతో వెచ్చగ ఉంటుందోయి

చెప్పలేని ఆ హాయి ఎంతో వెచ్చగ ఉంటుందోయి

చరణం 2:

చలిచలిగా గిలి వేస్తుంటే..

ఆ హా.. హా హా

గిలిగింతలు పెడుతూ ఉంటే

ఓ హో హో హో

చలిచలిగా గిలి వేస్తుంటే..

ఆ హా.. హా హా

గిలిగింతలు పెడుతూ ఉంటే

ChimataMusic.com
Patha Patala Parnasala

ఓ హో హో హో

చెలి గుండియలో రగిలే వగలే

చెలి గుండియలో రగిలే వగలే.. చలిమంటలుగా అనుకుంటే

చెప్పలేని ఆ హాయి ఎంతో వెచ్చగ ఉంటుందోయి

చెప్పలేని ఆ హాయి ఎంతో వెచ్చగ ఉంటుందోయి

చిటపట చినుకులు పడుతూ ఉంటే..

చెలికాడే సరసన ఉంటే

చెట్టాపట్టగ చేతులు పట్టి..

చెట్టునీడకై పరుగెడుతుంటే

చెప్పలేని ఆ హాయి ఎంతో వెచ్చగ ఉంటుందోయి

చెప్పలేని ఆ హాయి ఎంతో వెచ్చగ ఉంటుందోయి